క్లుప్తంగా

రజక అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా శ్రీను


నూతన కార్యవర్గ సభ్యులు

భానుపురి : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 42వ వార్డు రజక అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండారపు శ్రీను, ఉపాధ్యక్షుడిగా ఎల్లుట్ల చంద్రయ్య, కోశాధికారిగా సట్టు శంకర్, సహాయ కార్యదర్శిగా నున్న సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి పదవికి ఇరువురు పోటీ పడగా ఎన్నిక అనివార్యమైంది. సట్టు నాగయ్య, గుండెపురి జానయ్యలు పోటీలో ఉండగా మొత్తం 138 ఓట్లకు గాను నాగయ్యకు 44, గుండెపురి జానయ్యకు 93 ఓట్లు రాగా ఒక ఓటు పనికిరాకుండా పోయింది. దీంతో 49 ఓట్ల మెజార్టీతో గుండెపూరి జానయ్య ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడారు. వార్డులో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి కమిటీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు రజక పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా రాంప్రభు


రాంప్రభు

తిరుమలగిరి : మహాత్మా జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా తిరుమలగిరికి చెందిన తన్నీరు రాంప్రభును ఆదివారం ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా తన్నీరు రాంప్రభు మాట్లాడారు. కోఆర్డినేటర్‌గా అవకాశం కల్పించిన బీసీ సంక్షేమ సంఘం మంత్రి కమలాకర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కోఆర్డినేటర్‌గా శ్రీకాంత్‌గౌడ్

నాగారం : మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ ఈ నెల 11న హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో జరిగే మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాల కమిటీ కోఆర్డినేటర్‌గా ఆదివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవాలకు తనను కోఆర్డినేటర్‌గా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


విరాళం అందజేస్తున్న మందుల సామేలు

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లిలో నూతనంగా నిర్మించే శ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వరస్వామి ఆలయ (శివాలయం) నిర్మాణానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు ఆదివారం హైదరాబాద్‌లో రూ.25 వేల విరాళం ప్రకటించారు. ఆ నగదును ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు సామేలును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దానం సుజాతయాదగిరి, ఆకుల రాజేందర్, బొడ్డు అయోధ్య, శాగంటి నాగరాజు, కేసాని రాహుల్, పంది సురేందర్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

అర్వపల్లి : నేరాలను అరికట్టేందుకు గ్రామగ్రామాన ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అర్వపల్లి ఎస్‌ఐ బి.అంజిరెడ్డి కోరారు. ఆదివారం పర్సాయపల్లి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలను ఒప్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ కె. కృష్ణమూర్తి, నాగయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బలగం సినిమా నటుడు కర్ధానందంకు సన్మానం


కర్ధానందంను సన్మానిస్తున్న గ్రామస్తులు

తుంగతుర్తి : బలగం సినిమాలో నటించిన కర్ధానందం ఆదివారం మండల పరిధిలోని సంగెం గ్రామానికి వచ్చిన సందర్భంగా స్థానిక సర్పంచ్ ఏశమల్ల సుశీలసామేలుతో పాటు గ్రామస్తులు ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కలకోట్ల ఎలేజర్, ఏశమల్ల సరీన్, భిక్షంరెడ్డి, లింగయ్య, మల్యాల రాములు, మధుసూదన్‌రెడ్డి, రవి, మల్లయ్య, వెంకటయ్య, సామేలు, నాగరాజు, సంసోను, అశోక్, వెంకటేష్, మాణిక్యం పాల్గొన్నారు.

ముమ్మరంగా వరి కోతలు

- గ్రామాల్లో వరికోత మిషన్ల కొరత
- పెరిగిన ధరలతో రైతుల ఇబ్బందులు
- ఉపాధి పథకానికి అనుసంధానం చేయాలని వినతి


పంట కోస్తున్న వరికోత మిషన్

అర్వపల్లి : కొంతకాలంగా ప్రతి సీజన్‌కు గోదావరి జలాలను వదులుతుండటంతో వరిపంటలు సమృద్ధిగా పండుతున్నాయి. అయితే ప్రస్తుత యాసంగి సీజన్ పంటలు కోతకు రావడంతో రైతులు వరికోతలను ముమ్మరం చేశారు. దీనికితోడు అకాల వర్షాలు, ఈదురు గాలులు వస్తుండటంతో తొందరగా వరి కోతలు జరిపించాలని రైతులు కూలీలు, మిషన్ల కోసం పరుగులు తీస్తున్నారు. కూలీల కొరత గతంలోనే తీవ్రం కాగా ప్రస్తుతం వరికోత మిషన్ల కొరత కూడా ఏర్పడింది. దీనిని అదునుగా భావించిన వరికోత మిషన్ల యజమానులు వరికోతలకు ధరలను పెంచేశారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

మండలంలో ఇలా..

జాజిరెడ్డిగూడెం మండలంలో ఈ సీజన్‌కుగాను రైతులు 23వేల ఎకరాల్లో వరిసాగు చేశారు. అయితే 98,740 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. అన్ని గ్రామాల్లో ఇప్పటికే వరికోతలను ముమ్మరం చేశారు. మిషన్లు దొరకక రైతులు ఇబ్బందికి గురవుతున్నారు. గతంలో ఎకరం వరి కోతకు గంటకు మిషన్ ధర రూ.1,900ఉండగా ప్రస్తుతం రూ.2,200 నుంచి ఆపైనే తీసుకుంటున్నారు. రైతులు అకాల వర్షాల దృష్ట్యా ధర ఎక్కువ చెల్లించైనా మిషన్లు తెచ్చుకొని వరికోయిస్తున్నారు. పెరిగిన ధరలతో తమకు ఏమి మిగిలే పరిస్థితి లేదని అన్నదాతలు వాపోతున్నారు. వరికోతలు, నాట్లు తదితర వ్యవసాయ పనులను జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉపాధిహామీతో లబ్ధి చేకూరేలా చూడాలి



పంటలను సాగు చేస్తున్న రైతులకు పంట ఉత్పత్తికి అవసరమైన పనులను ఉపాధిహామీ పథకం ద్వారా చేయించాలి. ఫలితంగా రైతులకు లబ్ధి చేకూరుతుంది. వరినాట్లు వేయడం, వరికోత యంత్రాలకు చెల్లించే మొత్తాన్ని ఉపాధిహామీ పథకం ద్వారా రైతులకు అందించాలి.

– గుంటి రవి, రైతు, బొల్లంపల్లి

చట్టాన్ని సవరించాలని పోరాటం



పెరుగుతున్న ఖర్చులతో రైతుల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నందున ఉపాధిహామీ చట్టాన్ని సవరించాలి. వరికోత, వరినాట్లు తదితర పనులకు ఉపాధిహామీలో రైతులకు చెల్లింపులు జరిగేలా చూడాలి. ఈ విషయమై సీపీఎం ఎంతో కాలంగా పోరాడుతోంది. వచ్చే సీజన్ నుంచైనా అమలు చేయాలి.

– వజ్జె శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి

ఫొటోగ్రాఫర్లు ఐకమత్యంతో ఉండాలి


చెక్కు అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్

తిరుమలగిరి : ఫొటోగ్రాఫర్లందరూ ఐకమత్యంగా ఉండి ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను అమలు చేయించుకోవాలని ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ కోరారు. ఆదివారం తిరుమలగిరిలో మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీతో పాటు ఫొటోగ్రాఫర్లు ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వం ఫొటోగ్రాఫర్లకు వడ్డీ లేని రుణం అందించాలని కోరారు. మరణించిన ప్రతి ఫొటోగ్రాఫర్ కుటుంబానికి కుటుంబ భరోసా కింద అసోసియేషన్ సహాయ పడుతుందని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 54 మందికి కుటుంబ భరోసా కింద ఒక్కొక్కరికి రూ.1.40 లక్షలు అందించామని తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలగిరి ఫొటోగ్రాఫర్ షారాజ్ కుటుంబానికి రూ.1.40 లక్షల చెక్కు అందజేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.రఘునందన్‌రెడ్డి, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు కూకుంట్ల లాలు, రాము, మాధవరెడ్డి, నరోత్తమ్‌రెడ్డి, సందీప్ నేత పాల్గొన్నారు.

బలగం సినిమా ప్రదర్శన

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలోని 22వ వార్డులో స్థానిక కౌన్సిలర్ సిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బలగం సినిమా ప్రదర్శించారు. ఈ సినిమాను చూసేందుకు ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

అర్వపల్లి : రామన్నగూడెం, కొత్తగూడెం గ్రామాల్లో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, కాసర్లపహాడ్‌లో ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మరామలింగయ్య, పర్సాయపల్లిలో ఎంపీటీసీ గీతసురేష్, బీఆర్ఎస్ నాయకులు పందిరి యుగేందర్, మిర్యాల వెంకన్న, తిమ్మాపురంలో వైస్‌ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్ గౌడ్‌ల ఆధ్వర్యంలో ఎల్‌ఈడీ స్క్రీన్‌లపై బలగం సినిమాను ప్రదర్శించారు.

నాగారం : డి.కొత్తపల్లిలో సర్పంచ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం బలగం సినిమా ప్రదర్శించారు. సినిమా చూసేందుకు ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

సుమన్ యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ

భానుపురి : సూర్యాపేట పట్టణంలో ప్రతి సంవత్సరం వేసవి కాలంలో కోర్టు చౌరస్తా వద్ద బాటసారుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న సుమన్ యువసేన సేవలు ప్రశంసనీయమని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం అన్నారు. ఆదివారం సుమన్ యువసేన అధ్యక్షుడు గుండా వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి పోలబోయిన నర్సయ్య యాదవ్, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బండారు రాజా, పట్టణ సీఐ రాజశేఖర్, ఎస్‌ఐ క్రాంతి కుమార్, గోపవరపు రాజు, బొల్లం సురేష్, తల్లాడ వెంకటేశ్వరరావు, బోనగిరి విజయ్‌కుమార్, కర్నాటి రంగయ్య, పాలవరపు రాజేష్, ఉప్పల శ్రవణ్‌కుమార్, గుడిపాటి రమేష్, యామా రవికిరణ్, యామా నర్సింహారావు పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో వైభవంగా మహాసౌరహోమం


సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం మహాసౌరహోమాన్ని వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయసమేత సూర్యనారాయణస్వామిని అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాదసత్రంలో భక్తులకు అన్నదానం చేశారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, గణపురం నరేష్, అర్చకులు మిర్యాల రామశర్మ, వేణుగోపాలశర్మ, శ్రీనివాసశర్మ, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

నూతనకల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యనభ్యసించిన 1988–89 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ తరగతి గదుల్లోని స్మృతులను గుర్తు చేసుకోవడంతో పాటు స్నేహితులను, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గురువులను పూలమాలలు, శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్వర్, హన్మంతరావు, మోహన్‌రెడ్డి, మస్తాన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

స్థూపం ఆవిష్కరణ పోస్టర్ విడుదల


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : ఏప్రిల్ 19న వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరులో నిర్వహించనున్న ఎంసీపీఐ (యూ) మాజీ జాతీయ కార్యదర్శి మహ్మద్ గౌస్ ద్వితీయ వర్ధంతి సభ, స్థూపం ఆవిష్కరణ కార్యక్రమాల పోస్టర్‌ను ఆదివారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్‌లు మాట్లాడారు. మహ్మద్ గౌస్ ద్వితీయ వర్ధంతి సభకు సామాజిక, ప్రజా సంఘాలు, పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏపూరి సోమన్న, నలుగురి రమేష్, వీర పాపయ్య, నరసయ్య, రాములు, వెంకటేష్ పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

అర్వపల్లి : సూర్యాపేటలో ఈ నెల 11న జరిగే తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభను జయప్రదం చేయాలని ఆ అసోసియేషన్ జిల్లా కోశాధికారి మన్నె యాదగిరి కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారని చెప్పారు.

12 నెలల వేతనం చెల్లించాలి


మాట్లాడుతున్న నాగరాజు

నాగారం : రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శ పాఠశాలల్లో అవర్లీ బేసిక్ టీచర్ (హెచ్‌బీటీ) పద్ధతిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం చెల్లించడంతోపాటు, ఉద్యోగ భద్రత కల్పించాలని హెచ్‌బీటీ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డబోయిన నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన హెచ్‌బీటీ ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న హెచ్‌బీటీల కు 12 నెలల వేతనం ఇవ్వాలని, నెలకు 100 పీరియడ్స్‌కు బదులుగా 120 పీరియడ్స్‌కు పెంచి ప్రస్తుతం ఇస్తున్న రూ.18,200జీతానికి బదులు రూ.25,000ల వేతనం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో హెచ్‌బీటీ సంఘం జిల్లా అధ్యక్షుడు జహీర్‌బాబా, నర్సయ్య, శిల్ప, కళింగం, రవీందర్‌నాయక్, ఉమ, వెంకటయ్య, రమేష్, మహేష్, సిరాజ్, మల్లయ్య, వీరు, రజాక్, రేణుక, సునీత, కళావతి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల ధర్నాను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం నాయకులు

తుంగతుర్తి : అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే పెన్షనర్ల ధర్నాను విజయవంతం చేయాలని పెన్షనర్ల సంఘం జిల్లా నాయకుడు పి.సంతోష్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పెన్షనర్లకు ప్రైవేటు ఆస్పత్రులలో నగదు రహిత వైద్య చికిత్సలను అమలు చేయాలని, ప్రతినెల 1న పెన్షన్లు ఇవ్వాలని, ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పెన్షనర్లు ఓరుగంటి సత్యనారాయణ, కేతిరెడ్డి రవీందర్‌రెడ్డి, పుల్లయ్య, దాసు, ఉపేందర్, సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కుల మతాలకు అతీతంగా అభివృద్ధి


సూర్యాపేట : ఇఫ్తారు విందులో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్


తుంగతుర్తిలో ఇఫ్తార్ విందు..

సూర్యాపేట : కుల మతాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికే దక్కుతుందని సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ అన్నారు. ఆదివారం మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో 22వ వార్డులోని బిలాల్ మసీద్ వద్ద ముస్లింలకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, ఉర్దుఘర్ చైర్మన్ సయ్యద్, కౌన్సిలర్ తాహెర్ పాష, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రియాజుద్దీన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బుర బాల సైదులు, ఉపాధ్యక్షుడు చాంద్ పాషా, రఫీ, సయ్యద్ సలీం, నజీర్, గౌస్ మహమ్మద్, వార్డు ముస్లిం పెద్దలు మన్సూర్, బాబ, సొందు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మసీదులో టీడీపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకారపు రమేష్ ఆదివారం ఉపవాస దీక్షలో పాల్గొన్న ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం మత గురువు మౌలానా అబ్దుల్ అహద్, బాబాషర్ఫోద్దీన్, ఎండీ రఫీక్, సైదా, మహమ్మద్ జాన్, సిద్ధిక్, హమీర్, వహిద్, షేక్.కరీం, నజీర్ పాల్గొన్నారు.

క్రీస్తు పునరుత్థానం పొందిన పవిత్ర దినమే ‘ఈస్టర్’



భానుపురి : సూర్యాపేటలోని బాప్టిస్టు చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ప్రభుదాస్


చివ్వెంల : ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


నాగారం చర్చిలో..


భానుపురి : ఈస్టర్ వేడుకలకు హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, క్రైస్తవులు


నాగారం : ఫణిగిరి సీఎస్ఐ చర్చిలో..

భానుపురి : సర్వ మానవాళి కోసం క్రీస్తు పునరుత్థానం పొందిన పవిత్ర రోజును ఈస్టర్ పర్వదినంగా పిలుస్తారని జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవాధ్యక్షుడు, సెంటనరీ బాప్టిస్ట్ చర్చి సంఘ కాపరి ఎం.ప్రభుదాస్ అన్నారు. ఆదివారం సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవులను ఉద్దేశించి ప్రత్యేక సందేశం ఇచ్చారు. సత్యాన్ని అంతం చేయాలని ప్రయత్నించిన ప్రతిసారి ఏదో ఒక రూపంలో పుడుతుందని.. ఇదే ఈస్టర్ మనకు అందించిన నీతి అన్నారు. ఏసు మానవాళికి శాంతి, కరుణ, ప్రేమ చూపారని.. ఆయన చూపిన బాటలో మనమంతా పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, క్రిస్టియన్ మైనార్టీ కో ఆప్షన్ మెంబర్ పెద్దపంగు స్వరూపారాణి శశికాంత్, మీడియా కన్వీనర్ దుర్గం ఏలీయా (వెంకటయ్య), 35వ వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్, సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షుడు హుబర్ట్ రాజన్, ప్రధాన కార్యదర్శి వంగూరు డానియల్ పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు పునరుజ్జీవుడు కావడమే ఈస్టర్

అర్వపల్లి : ఏసుక్రీస్తు పునరుజ్జీవుడు కావడాన్నే ఈస్టర్‌గా పిలుస్తారని తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇరుగు సంసోన్ అన్నారు. ఆదివారం అడివెంల క్రాస్‌రోడ్డులోని కవనెంట్ చర్చిలో జరిగిన ఈస్టర్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ప్రేమవిందును ఏర్పాటు చేసి అన్నదానం నిర్వహించి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తేనె మహేష్, పాస్టర్ జేమ్స్‌రాజు, ఏపూరి రమేష్, ప్రభుదాస్, లింగాచారి, దాసు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల పరిధిలోని ఖాసీంపేట గ్రామంలోని బెతెస్థ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో ఆదివారం ఈస్టర్ ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గుడ్ ఫ్రైడే రోజు శిలువ వేయగా, మూడవ రోజైన ఆదివారం యేసుక్రీస్తు తిరిగి వచ్చాడని, అందువల్ల ఆదివారం ఈస్టర్ ఆరాధన కార్యక్రమం జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుర్గం ప్రభాకర్, హోసన్నా, తీతు, సాగర్, యేసుపాదం, బాబు, నాగరాజు, వీరబాబు, కళింగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని చర్చిలలో ఆదివారం ఈస్టర్ డే వేడుకలను క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. నాగారం, ఫణిగిరి, వర్ధమానుకోట, పస్తాల తదితర గ్రామాల్లోని చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రత్నాకర్, కడారి సోమయ్య, ఎల్క అనిత, మనోజా, ఎల్క శ్రీను, రోజా, ఎల్క సైదులు, శారద, జాజుల శ్రావణ్, అనిత, ముదిగొండ లాజర్, కర్నే మాణిక్యం, పేరుమల్ల జాన్‌వెస్లీ, యాట భాస్కర్, గోరంట్ల లక్ష్మయ్య, బాషమల్ల సుధాకర్, అఖిల్, చింటూ, సందీప్, ముదిగొండ కళమ్మ, జయమ్మ, యాదమ్మ, మరియమ్మ, ధనమ్మ, వసంత, సారమ్మ, కృప, మంజుల, శ్రీలత, స్వరూప, స్మిత, హారిక, గీత, పరిమళ పాల్గొన్నారు.

మెహరాజ్ ట్రస్ట్ సేవలు అభినందనీయం


ఫ్రీజర్‌ను అందజేస్తున్న సిద్ధిఖ్ పాష

సూర్యాపేటటౌన్ : డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సిద్ధిఖ్ పాష దివంగత తన సహచరి మెహరాజ్ పేరున ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి నిరుపేదలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య అన్నారు. మెహరాజ్ చనిపోయి 5 సంవత్సరాలు అయిన సందర్భంగా పట్టణంలోని బాలాజీనగర్ మదీనా మసీద్ బజారు ప్రజల సౌకర్యార్థం డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సిద్ధిఖ్ పాష ఆదివారం ఫ్రీజర్‌ను అందజేశారు. అనంతరం హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ఉపాధ్యాయులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మందారి డేవిడ్ కుమార్, మల్లు వెంకట్రామ్ రెడ్డి, కిషన్ సింగ్, మౌజమ్‌లు నౌసాద్ ఖాసీం, గౌస్ భాయ్, ఖలీక్ అహ్మద్, జాఫర్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏపూరి సోమన్న

మద్దిరాల : ఉద్యోగాలకు సంబంధించిన పేపర్లను రాష్ట్ర ప్రభుత్వం లీక్ చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తోందని వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ : దోసపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి గద్దల వెంకన్న తండ్రి గద్దల ఇద్దయ్య ఇటీవల మృతి చెందాడు. ఆదివారం మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మామిడి అంజయ్య, నాగార్జున, కొండేటి రాంబాబు, మేకల శ్రీను, జగన్, ప్రభాకర్ రెడ్డి, నగేష్, ప్రణయ్, బోనయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన చిప్పపల్లి వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా స్థానిక వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల ఆదివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5,000ల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూరం వెంకన్న, చిప్పలపల్లి సోమయ్య, ఎల్క సైదులు, అంజయ్య, ఎల్లయ్య, చిప్పలపల్లి శివ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

వెంకమ్మ మృతి తీరని లోటు

నూతనకల్ : లింగంపల్లికి చెందిన వైఎస్సార్‌టీపీ నాయకులు పంతం వెంకమ్మ మృతి పార్టీకి తీరని లోటని వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న అన్నారు. ఆదివారం గ్రామంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మేకల నాగయ్య, ధనియాల సాంబయ్య నాయుడు, సందా వెంకన్న, గాజుల సురేందర్, పంతం యాకయ్య, చింతకుంట్ల పరమేష్, వెలుగు అంజయ్య, జక్కుల సైదులు తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు